**ఆ** ఇల్లు ఒక్కటే హడావిడిగా వుంది.

అక్కడ జనం అటూ, ఇటూ తొందర తొందరగా పచార్లు చేస్తున్నారు. అస్థిమితంగా అటూ, ఇటూ కదులుతున్నారు.



కన్నెపల్లి గోపాలకృష్ణ

అందరి ముఖాల్లోనూ విచారం తొణికిసలాడుతోంది. కదిపితే చాలు ఏడ్చేసేలా వున్నారు.

వచ్చేపోయే జనం — ఇల్లు రద్దీగా ఉంది. అంతమంది వస్తూ పోతున్నా అక్కడ నీరవ నిశ్శబ్దమే తొణికిసలాడుతోంది. కనీసం గుసగుసలైనా వినబడ్డం లేదు. అందరూ ఆత్రుతలో అదిగో ఆ గదివైపే చూస్తున్నారు. కొంత మంది అ సోఫా దగ్గర తచ్చాడుతున్నా రెందుకో? ఆ సోఫా మీద కూర్చున్నాయన కళ్ళల్లో జీవం లేదు. మొహం పాలిపోయివుంది. ఏదో ఆలోచిస్తున్నట్లుగా కూర్చొని వున్నాడతను.

మాటిమాటికీ ఆ గదివైపే చూస్తూ నిట్టూర్పులు విడుస్తున్నాడతను. ఆయన నిట్టూర్చిన శబ్దం వినగానే 'ప్చ', 'పాపం!' 'కడుపు తరుక్కుపోతోంది' 'ఇటువంటి కష్టం పగవాడికికూడా వద్దు' వంటి అనునయ వాక్యాలతో నిండిపోతోంది. ఆయన అసహనంగా చూడగానే గప్‌చిప్ అయిపోతోంది. నిముషాలు భారంగా దొర్లుతున్నాయి.

ఆ గది తలుపులు యెప్పుడు తెరుచుకుంటాయా అని అందరూ సస్పెన్స్‌తో చూస్తున్నారు.

కొండంత విచారాన్ని ముఖమీద పులుముకున్నా, "ఎందుకొచ్చిన తద్దినంరా బాబూ యిది?. "ఈయనగార్ని చూడు అపరసన్యాసిలా ఫోజు." "అయినా గోరంతలు కొండంతలు చేస్తారు వీళ్ళు. మధ్యన మన కొచ్చేయి పాట్లు" అని అనుకుంటున్న వాళ్ళు ఎంతో మంది. ఎప్పుడెప్పుడు రిజల్ట్ వస్తుందా, ఎప్పుడెప్పుడు బయటపడదామా




అని విసుగ్గా నిరీక్షిస్తున్నారు అక్కడివారు.

బయట కారాగిన చప్పుడయింది. ఎవరో పురప్రముఖులొచ్చారు. జనాన్ని చీల్చుకొని తిన్నగా ఆయన దగ్గరకు వెళ్ళారు.

వారి కళ్ళు ఎర్రగా వున్నాయి. గ్లిజరిన్ పెట్టుకొని నటిస్తున్న నటుల్లా వున్నారు వారు.

వారిలో ఒకాయన "బాధపడకండి సార్! కష్టాలు మనకాక్కకపోతే మరింకెవరికి వస్తాయి? ఇలాటి సమయంలోనే ధైర్యంగా ఉండాలి." అన్నాడు అనునయంగా.

గోల్డ్‌ఫ్రేమ్ కళ్ళద్దాలున్న మరోవ్యక్తి అందుకొని "నేనిప్పుడే హైద్రాబాద్‌నుంచి వచ్చాను సార్! రాగానే ఈ దుర్వార్త. తటాల్న వచ్చేశాను. ఏం ఫర్వాలేదు. అంతా బాగుంటుంది" అన్నాడు.

నేను తీసిపోయానా అన్నట్లు ఇంకొకాయన "మిమ్మల్ని చూస్తే నా గుండె చెరువవుతోంది సార్! మీలాటి సున్నిత హృదయులకు రావాలా ఈ కష్టాలు! పైన దేవుడున్నాడు సార్. మిమ్మల్ని చల్లగా చూస్తాడు" అన్నాడు జీరపోయిన గొంతుతో.

సోపామీద కూర్చున్న ఆయన తలెత్తి వారివైపు చూశాడు. ఎడం చేత్తో ముఖం గట్టిగా రుద్దుకొని, కళ్ళు నులుముకొని, రుమాలుతో ముఖం కప్పేసుకున్నాడు.

అక్కడి జనం ఒక్కక్షణం నిరుత్తరులయ్యారు. మరుక్షణం వారి కందరికీ కర్తవ్యం గుర్తొచ్చింది. అంతే! జేబులలోంచి రుమాళ్ళువచ్చి, వారి ముఖంమీదకు చేరాయ్. అందరూ కళ్ళు వత్తుకోసాగారు. కొంతమంది యేకంగా ముక్కులు చీదెయ్యసాగారు.

ఇంతలో—

ఆ గది తలుపులు బార్లా తెరచుకొన్నాయి. ముఖాలు వేళ్ళాడేసుకొని ముందుగా నర్సులు బయటపడ్డారు. వారిని చూడగానే జరిగిందేవిటో అందరికీ అర్థమయింది.

---

## ఆర్కిటెక్టు

**ఆ**కుపచ్చని డిజైన్లు కత్తిరించి
ప్రకృతిలో తగిలిస్తున్న ఆర్కిటెక్టు
సూర్యుడు!

— మిరియాల రామకృష్ణ

---



## జీవిత విశేషాలు

పుట్టిందీ పెరిగిందీ, బియ్యేస్సీవరకూ చదివిందీ టెక్కలి (శ్రీకాకుళం జిల్లా)లోనే. ఫిబ్రవరి పదవ తేదీతో ఇరవై రెండు సంవత్సరాలు నిండాయి. నిరుడు "ఆడవాళ్ళూ మీకు జోహార్లు" అని 'ఆంధ్రజ్యోతి' ప్రచురించిన కథ ద్వారా పత్రికారంగ ప్రవేశం. తెలుగు విజ్ఞానసమితి, దొనిమలైవారు, సర్వబ్రాహ్మణ సంఘ సమాఖ్య, మచిలీపట్నంవారు కథల పోటీల్లో ప్రథమ బహుమతుల నిచ్చారు. అగ్రవర్ణ ముద్ర కారణంగా ఎమ్మెస్సీ సీటు దొరక్క ప్రస్తుతం నిరుద్యోగపర్వ అధ్యయనం. కథలు వ్రాయడం, పుస్తకాలు చదవడం, స్నేహితుల్తో చర్చించడం హాబీలు.

—కన్నెపల్లి గోపాలకృష్ణ

హాలంతా సానుభూతి చప్పుడులతో నిండిపోయింది. నర్సులవెనకే దీనమైన ముఖాలతో, భారంగా అడుగులువేస్తూ ముగ్గురు డాక్టర్లు బయటకువచ్చారు. వారు ఆ సిటీలో ప్రఖ్యాతిగాంచిన సర్జన్లు. మెల్లగా అడుగులో అడుగు వేసుకుంటూ సోఫాదగ్గర నిలబడ్డారు

"సారీ సర్. మేం చెయ్యగలిగిందంతా చేశాం. మృత్యువుతో ఎంతో హోరాహోరీగా పోరాడినా జయించలేకపోయాం. పేషెంటును దక్కించలేకపోయాం. ఉయార్ వెరీ సారీ!" వారిలో కాస్త పెద్దాయన మంద్రస్వరంతో అన్నాడు.

సోఫామీద కూర్చున్నాయన ముఖం వెలవెల లాడింది. ఒక్కసారిగా రెండు చేతులూ ముఖాని కడ్డుపెట్టుకొని బావురుమని ఏడ్చేశాడు.

ఆశ్రిత జనులందరూ ఘొల్లుమన్నారు.

హాలంతా ఒక్కసారిగా దుఃఖసముద్రమయింది.

ఆయనే ముందుగా తేరుకొని ఆపరేషన్ గదిలోకి వెళ్ళారు. దుప్పటి తొలగించి మృతదేహాన్ని చూసి ఇంకోసారి ఏడ్చారు.

ప్రజలందరి దర్శనార్థమై ఆ మృత జీవిని హాల్లో మధ్యగా సోఫాపైన వుంచారు.

జనమందరూ ఒకొక్కరుగా చూసి, కాసిని కన్నీళ్ళు కార్చేస్తున్నారు.

ఇంతకీ ఆ మృత జీవి ఎవరూ?

ఆయన భార్యా? కూతురా? కొడుకా? తమ్ముడా? తల్లా? కాదండీ బాబూ కాదు. మీరనుకొన్న రిలేషన్‌షిప్స్ యేవీకావు. ఆ జీవి ఆయన ఆరోప్రాణం. ఇల్లంతా కలిపెట్టుకు తిరిగే విశ్వాసప్రాణి.

అయ్యో! ఇంకా అర్థం కాలేదా మీకు.

ఆ మృత జీవి—

శ్రీమాన్ అమాత్య శేఖరుంవారి ముద్దుల శునకం.




రీటాతో కేశ సంరక్షణ

జుట్టు అద్భుతంగా ఉండేటట్టు చేసేది రీటా. దానిలో అటువంటి శక్తీ, సువాసనా ఉన్నాయి - శిరోజాలు సహజంగా, చక్కగా పెరగడానికీ, చల్లదనానికీ, దానికదే సాటి రీటా వాడి. మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధి చేసుకోండి. మీ శిరోజాలు ఏపుగా, ఒత్తుగా పెరిగి నిగనిగలాడుతూ మెత్తగా ఉంటాయి.




రీటా

నేడే ఒక సీసా కొనండి
ప్రతిచోటా దొరుకును

స్త్రీలూ పురుషులూ వాడవచ్చును

ఇప్పుడు సూపర్ ఎకానమి (100 ml) సైజులో కూడా వస్తున్నది.